నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

శుక్రవారం | జనవరి 03. 2025 | www.navatelangana.com

విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ తరగతులు

నవతెలంగాణ -నవాబ్‌పేట



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీవో జయరాంనాయక్, ఎంఈఓ నాగ్యానాయక్ తెలిపారు.సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మారు తున్న కాలానికి అను గుణంగా కంప్యూటర్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకంటే భిన్నంగా చదువు అందించా లన్నారు.కంప్యూటర్ శిక్షణ తరగతులు అన్ని పాఠశాలల్లో నిర్వహించే ఏర్పాటు చేస్తామన్నారు.

ఎస్ఎఫ్ఐ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ ,ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడు కుంటున్నా మన్నారు. దేశంలో తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ, నూతన విద్యా విధానాన్ని తరిమికొడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8250 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ బకాయిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి 2025లో మొత్తం స్కాలర్‌షిప్‌ను విడుదల చేసేవరకూ పోరాటం చేస్తామన్నారు. అదేవిధంగా తక్షణమే కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి చేరే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు నందు, నాయకులు రాము, భగవంతు, బన్నీ పాల్గొన్నారు.

అవినీతి రహిత ప్రజాపాలన ప్రజలకు అందించడమే మాలక్ష్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పాలకులం కాదు సేవకులం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

అవినీతి రహిత ప్రజాపాలన ప్రజలకు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు సైతం ప్రజలకు సేవ చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం లోకి స్వేచ్ఛగా, సంతోషంగా అడుగు పెట్టబోతున్నామన్నారు.మాది అధికారుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. సంవత్సర క్రితం డిసెంబర్ 7 ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇప్పుడిప్పుడే అధికారులకు అర్థం అవుతుం దన్నారు. మేము పాలకులం కాదు సేవకులం అని ఆయన పునరుద్ఘాటించారు. అక్కడక్కడా కొందరిలో ఆలసత్వం ఉందన్నారు. తమ దృష్టికి వచ్చిన చిన్న చిన్న పనులను సైతం పెండింగ్ లో పెట్టవద్దని తమ దృష్టికి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. గతంలో తెలిసో తెలియక చేసిన తప్పిదాలను, అలసత్వాన్ని వదిలి, ప్రజా ప్రభుత్వం ప్రజలకోసం పడుతున్న ఆరాటాన్ని అధికారులు అర్థం చేసుకొని సమన్వయం తో కలిసి పనిచేసి మహబూబ్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఫోటో అందజేత



నవతెలంగాణ-నవాబ్‌పేట

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ జ్యోతి అంబాదాస్ తన పాత ఫోటోలు జతచేసి ఒక దగ్గర చేర్చి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి పుట్టినరోజు ఫ్రేమ్ కట్టించి గిఫ్టుగా ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొల్లి నరసింహులు,ఉప సర్పంచ్ సురేష్,యువ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రమేష్ అందరూ ఆప్యాయతంగా కలిసి మోమెంటో అందజేశారు.

మైసమ్మ జాతర మహోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ -నవాబ్ పేట



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్య నిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి 7వ తేదీ వరకు జాతర మహోత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. భక్తిశ్రద్ధలతో జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు మాజీలు ముఖ్య నాయకులు తదితరులు హాజరవుతారని తెలిపారు.

మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ ఎంపీగా ఉన్నప్పుడు నవాబ్ పేట మండల అభివృద్ధికి సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ఘనత మన్నే శ్రీనివాస్ రెడ్డిది తెలిపారు. అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,సింగిల్ విండో అధ్యక్షులు మాడెమోని నర్సిములు, రవీందర్ రెడ్డి,శ్రీనివాస్,సంతోష్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్, గోపాల్ గౌడ్, యాదయ్య,సత్యం,కో అప్షన్ తాహెర్ గాండ్ల రవి, శ్రీను, గోపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,మెండే అంజయ్య,పురుషోత్తం యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో శుక్రవారం మరమ్మతులు ఉన్నందున బాలానగర్ మండలం లోని బాలానగర్, కౌతాపూర్, నేరాళ్లపల్లి.. కేతిరెడ్డి పల్లి, మోతి గణపూర్, అమిస్త్ ,కాటానమిల్ అల్ట్రాపైప్ గుండెడ్. ఫీడర్ ల యందు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కరంట్ ఉండదని మండల విద్యుత్ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇక స్థానిక సమరం ..?

- సంక్రాంతి తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు మూహూర్తం
- ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఆశావాహులు
- ఎన్నికల సంవత్సరంగా - 2025
- స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



ఈ ఏడాది సంక్రాంతి తరువాత మొదలయ్యే ఎన్నికల వేడి మొదలుకానున్నది. స్థానిక సమరంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు సైతం 2025 చివర వరకు కొనసాగే అవకాశమున్నది. ముందుగా జిల్లా, మండల పరిషత్, ఆ తర్వాత సర్పంచ్ వెనువెంటనే మున్సిపల్, ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆశావాహులు ఇప్పటికే నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు.అధికారులు సైతం ఆ దిశగా ఏర్పాటు పూర్తి చేశారు. జనవరి నెలలో కోడ్ వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు విశ్లేషకులు భావిస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు పూర్తైనా వెంటనే గ్రాడ్యుయేట్, టీచర్, అసెంబ్లీ కోటాలోని మొత్తం 8 ఎమ్మెల్సీ స్థానాలకు ఎలక్షన్స్ జరగనున్నాయి.ఇవి ముగిసిన కొన్ని రోజులకే మున్సిపల్ ఎన్నికలకు ముహుర్తం ఖరారయ్యే అవకాశమున్నది.ఈ వరుస ఎన్నికలతో రాష్ట్రంలోని అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపిక, ప్రచారంలో బిజీబిజీగా గడపనున్నాయి.ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులను స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలని అదిష్టానం నుండి సంకేతాలు వస్తున్నాయి.

సంక్రాంతి తర్వాత 'లోకల్' ఎన్నికలు

2025ను స్థానిక సంస్థల ఎన్నికల ఏడాదిగా చెప్పవచ్చు. గ్రామీణ స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి ఇప్పటికే పది నెలలు అయింది. జీపీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. పాలకవర్గాలు లేకపోవడంతో అభివద్ధి పనులు చేపట్టడానికి అటంకాలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక రాగానే రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నది.దీంతో సంక్రాంతి తరువాత ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు, చిక్కులు ఎదురుకాకుంటే.. సంక్రాంతి తరువాత నుంచి వరుసగా స్థానిక సంస్థల ఎన్నికల జరగనున్నాయి.మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం మొగ్గు చూపుతున్నది. ఆ తరువాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు 20 రోజుల సమయం సరిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామపంచాయితీలున్నాయి. వీటి పరిధిలో 169 ఎంపీటీసీలు, వనపర్తిలో 255 గ్రామపంచాయితీలు వీటి పరిధిలో 114 ఎంపీటీసీలు, గద్వాలలో 255 గ్రామ పంచాయితీలు 141ఎంపీటీసీలు.నాగర్‌కర్నూల్‌లో 461 గ్రామపంచాయితీల పరిధిలో 147 ఎంపీటీసీలు. నారాయణపేటలో 280 పంచాయితీల పరిధిలో 148 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

దసరా తరువాత మున్సిపల్ ఎన్నికలు

ముందుగా గ్రామీణ స్థానిక సంస్థలు, ఆ తరువాత ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించిన తర్వాతే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటికి దసరా తరువాతే ఎన్నికలు జరిగే అవకాశముంది.అప్పటివరకు వాటికి స్పెషల్ ఆఫీసర్లతో పాలన వ్యవహారాలను నడిపించనున్నారు.ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 120 మున్సిపాల్టీల పాలక మండళ్ల పదవీ కాలం ముగియనున్నది.

వరుసగా ఎన్నికలు ..

ఈ ఏడాది వరుస ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ రోజుల పాటు ఎన్నికల కోడ్ అమలులో ఉండే అవకాశాలున్నాయి. రూరల్ లోకల్ బాడీస్ ఎన్నికలను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజుల పాటు సమయం పడుతుందని అధికారులు అంటున్నారు. అంటే షెడ్యూలు ఇచ్చినప్పటి నుంచి కొత్త పాలక మండళ్ల బాధ్యతలు తీసుకునే వరకూ కోడ్ అమల్లో ఉండ నున్నది.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కనీసం 40 రోజులు పాటు ఎన్నికలు జరిగే జిల్లాల్లో కోడ్ అమల్లో ఉంటుంది.ఇవి ముగిసిన తరువాత అర్బన్ స్థానిక సంస్థలు నిర్వహించే సమయంలో మళ్లీ ఎన్నికల కోడ్ రానున్నది.

కీలం కానున్న వామపక్షాలు

పార్టీ గుర్తు ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీలు, మున్సిపల్ ఎన్నికలతో పాటు రాజకీయాల పార్టీ గుర్తు లేకుండా పోటీ చేసే సర్పంచు ఎన్నికలు సైతం స్థానిక ఎన్నికల్లో వామపక్ష పార్టీలు కీలకం కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో వనపర్తి జిల్లా అమర చింత మున్సిపాల్టీలో ఇప్పటికే వైస్ ఛైర్మెన్‌గా ఉన్నారు. వీరు ఈసారి మరింత బలపడే అవకాశాలున్నాయి. ఇంకా అదే జిల్లాలో వీపనగండ్ల, పాన్‌గల్, పెబ్బేర్ తో పాటు జిల్లా కేంద్రంలోనూ మంచి ఆదరణ ఉంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈసారి ఎన్ని కల్లో కీలకం కాను న్నాయి. నాగర్‌కర్నూల్, నారాయణపేట, మహబూబ్ నగర్, గద్వాల పరిధిలో సైతం స్థానిక ఎన్నికల్లో సీపీఐ(ఎం) పట్టుసాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పార్టీలకు చాలెంజ్

రూరల్, అర్బన్ స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చాలెంజ్ గా తీసుకోనున్నాయి. పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో సైతం తమ కేడర్‌ను గెలిపించుకునేందుకు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి.లేకపోతే గ్రామాల్లో పార్టీ ఉనికికి ఇబ్బందిగా మారే ప్రమాదముంది.అలాగే పార్టీ గుర్తులతో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేటర్, కౌన్సిలర్ ఎన్నికలను మూడు పార్టీలు సీరియస్‌గా తీసుకోనున్నాయి. ఈ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించిన పార్టీలే ఆయా జిల్లాల్లో రాజకీయంగా పైచేయి సాధిస్తుంటాయి.



విద్యాసంస్థలలో మౌలిక వసతుల కల్పన కోసమే విద్యానిధి

- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు క్రీడాలను ప్రోత్సహించేందుకు మహబూబ్ నగర్ విద్యా నిధిని ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేను గడచిన ఏడాదిలో విద్యను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేశానని తెలిపారు. అందులో భాగంగా కొత్తగా ప్రభుత్వ ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలను తీసుకొచ్చాను అని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించుకున్నామన్నారు. గడచిన ఏడాదిలో ప్రభుత్వ పాఠశాలను నిరంతరం తనిఖీ చేస్తూ మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేశానన్నారు.ఈ ఏడాది నుండి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో మౌలిక వసతులు క్రీడలను ప్రోత్సహించడం కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిధుల కోసం ఎదురు చూడకుండా మహబూబ్‌నగర్ విద్యా నిధిద్వారా నిధులు సేకరించి ఖర్చు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఎస్‌బీఐ కలెక్టర్ కార్యాలయం బ్రాంచి, అకౌంట్ నెంబర్ 43676342719,ఈ విద్యా నదికి కలెక్టర్ ఆధ్వర్యంలో సీపీ ఓ చైర్మన్ గా ఉంటారని తెలిపారు . ప్రతి నెల నా జీతం నుంచి లక్ష రూపాయలు ఈ విద్యా నిధులు జమ చేస్తున్నట్లు ప్రకటించారు. పట్టణంలోని వ్యాపారులు విద్యాసంస్థల అధిపతులు మిత్రులతో కలిపి ఏడాదికి కోటి రూపాయలు సమకూర్చుకొని విద్యార్థుల అవసరాల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రతి రెండు వార్డులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులతో 9 ,10 తరగతులకు ప్రతిరోజు సాయంకాలం 5 నుండి 7:00 వరకు చదువు ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. ఏడాదికి రెండు కోట్ల చొప్పున నాలుగు సంవత్స రాలలో 10 కోట్లు ఖర్చు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పాలకులు విద్యను పట్టించు కోకపోవడం వలన రాష్ట్రంలోనే వెనుకబడి పోయామని తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రములో మొదటి స్థానంలో నిలబెడ తానని ధీమా వ్యక్తం చేశారు. నా పుట్టిన రోజుకు పార్టీ నాయకులు అభిమానులు బ్యానర్లు కట్టొద్దని కేకులు కట్టు చెయ్యొద్దని ,కొత్తగా పెళ్లి చేసుకునే జంటలు వారి ఖర్చు నుండి 5000 రూపాయలు విద్యానిధిలో జమ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్,వీణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే : టీఎస్ యూటీఎఫ్

నవ తెలంగాణ - మిడ్జిల్



వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలకు మంచి రోజులు రాబోతున్నాయని , ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల అందరి పైన ఉందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ నరసింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో కేజీబీవీ సమగ్ర శిక్ష అభియాన్ టీఎస్ యూటీఎఫ్ 2025 నూతన క్యాలెండర్ ను మండల విద్యాధికారి సుధాకర్ జీహెచ్ఎం సరస్వతి ఆవిష్కరించారు. సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం టీఎస్ యూటీఎఫ్ సంఘం పనిచేస్తుం దన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేదానికోసం, కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మధ్యాహ్న భోజనం మరింత నాణ్యతగా పెట్టాలని, అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం టీఎస్ యూటీఎఫ్ సంఘం పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేదానికోసం, కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు.కేజీబీవీ ,సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కారణంగా నిరుపేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులతో చర్చించి తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి సమ్మెను విరమింపజేయాలని పేర్కొన్నారు. పిల్లలు ఉంటేనే ఉపాధ్యాయులు ఉంటారు ఉపాధ్యాయులు ఉంటేనే బడులు ఉంటాయని పిల్లలను బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉపాధ్యా యుల పైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ , లక్ష్మయ్య, విజయభాస్కర్, విజయ భాస్కర్, అనంతరెడ్డి, యాదయ్య, కృష్ణయ్య, కోట్య నాయక్, హరియా, జానకమ్మ, ప్రియాంక, ప్రభావతి, రాజ్యలక్ష్మి, పరిమళ, కృష్ణమ్మ, మంజుల పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ



నవతెలంగాణ- జడ్చర్ల



విద్యార్థులకు బూట్లను జడ్చర్ల మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 74 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గారి సొంత నిధులతో బ్రాండెడ్ కంపెనీ టాటా మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుశాంత్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేసిన సందర్భంలో విద్యార్థులు బూట్లు, లేక కాలినడకన పాఠశాలకు వెళ్లడం చూసి చాలా బాధపడ్డారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బూట్లను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి బూట్లు పాటు బ్యాగ్ ,వాటర్ బాటిల్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు వాసు యాదవ్, నియోజక వర్గ జనరల్ సెక్రెటరీ బొక్క రాఘవేందర్, మండల అధ్యక్షుడు రాంప్రసాద్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గిరి పసాద్, వైస్ ప్రెసిడెంట్, మనుక రాజు, సిద్దు,చాకలి శేఖర్,చాకలిగిరి, మచ్చేందర్, శ్రీశైలం, రాజు,ప్రణయ్,గోపాల్,జాంగిర్, గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకుంటే విజయం



నవతెలంగాణ -మహమ్మదాబాద్

విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకుంటే విజయం సాధించవచ్చని హార్టఫుల్నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధులు రాఘవేందర్,సురేష్ కుమార్ అన్నారు. హార్టఫుల్నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో హెల్ప్ రెండోదశ, కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పొందడంతో పాటు సంతోషకర జీవితాన్ని పొందవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ ఆర్.రవీందర్, అధ్యాపకులు బాబురావు, ఖాజానిజముద్దీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

12 మందికి రిమాండ్

నవతెలంగాణ బాలానగర్



డిసెంబర్ 31వ తేదీన అధికంగా మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మందిని పోలీసులు పట్టుకొని పోలీసుల తనిఖీలు పట్టుపడ్డ నిందితులను గురు వారం జడ్చర్ల మున్సిపల్ కోర్టు ఎదుట జిల్లా మున్సిపల్ స్టేట్ జరిమానా మన విధించి వదిలిపెట్టినట్టు తెలిపారు. నేటి నుండి మద్యం తాగి వాహనాలు నడిపితే మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని బాలానగర్ ఎస్సై తిరుపాలజీ తెలిపారు.

పకడ్బందీగా ఇందిరమ్మఇళ్ల ఆన్‌లైన్

నవతెలంగాణ నవాబ్ పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని దరిపల్లి వెంకటేశ్వర తాండా కేశవరావు పల్లి చౌడూర్ కొల్లూరు పోమాల గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల స్థలాలను గురువారం ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ జ్యోతి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచా యతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.దీంతో పాటు వెంకటేశ్వర తాండాలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల గురించి పరిశీలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | జనవరి 03. 2025 | www.navatelangana.com

జిల్లా సర్వేను అడిషనల్ కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు., ఆత్మకూరు మండల పరిధిలోని పండించర్ల గ్రామంలో గురువారం సాయంత్రం వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భం గా కుటుంబ యజమానులు దగ్గరికి వెళ్లి సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీరామ్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్‌ను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ జిల్లా విద్యాధికారి అంజయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు గల మూత్రశాలలను ,ప్రయోగ శాలలను తనిఖీ చేశారు. అదేవిధంగా కళాశాల విద్యార్థులను సమావేశపరిచి మార్చిలో నిర్వహించే పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో విషయాలను విద్యార్థులకు మరియు అధ్యాపకులకు సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డి అధ్యాపకులు విశ్వేశ్వర్ , రాఘవేంద్రరావు, వీణ,లలితమ్మ, కురుమూర్తి,చైతన్య రాణి, సునీల్ కుమార్ రెడ్డి, పావని, రాఘవేందర్, బాలకృష్ణ, బుచ్చయ్య, రామన్ గౌడ్, సతీష్ కుమార్, విమల, అనిత కళాశాల బోధనేతర సిబ్బంది ఉన్నారు.

సీఎం కప్ పోటీలో వీపనగండ్ల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-వీపనగండ్ల



హనుమకొండ లో జరిగిన సీఎం కప్ రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీలో వీపనగండ్ల గ్రామానికి చెందిన మధుగని రాముడు కుమారుడు, మధుగని శశింద్ర విద్యార్థి రాష్ట్రస్థాయిలో మూడవ బహుమతి సాధించి ప్రశంసా పత్రం ని అందుకున్నారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

త్వరితగతిన విత్తనాలు నాటాలి..

- ఎంపీడీవో కృష్ణయ్య



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాలలో గల నర్సరీలలో బ్లాక్ ఫిల్లింగ్ పూర్తి చేసిన కూడా విత్తనాలు నాటలేదని.. త్వరితగతిన విత్తనాలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని గుడిగాని పల్లి, మాదారం, రాచాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి .. బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి.. విత్తనాలు నాటలేదనీ .. డిసెంబర్ నాటికే విత్తనాలు నాటవలసివున్నా, ఇంకా ఎప్పటికి పూర్తి చేస్తారని, రెండు మూడు రోజుల్లో మండల పరిధిలోని అన్ని నర్సరీలలో సీడ్స్ డిబ్లింగ్ పూర్తిచేయాలని సూచించారు.సందర్శనలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఇరుముడి పూజలోఎమ్మెల్యే..



నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని బుధార్పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా నిర్వహించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు జంగయ్య యాదవ్, వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రాజు, నారాయణ నాయక్, అలీ తదితరులు ఉన్నారు.

పుస్తెలతాడు అపహరణ

నవతెలంగాణ నవాబ్‌పేట

రోడ్డు మార్గంలో వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లారని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.మండల పరిధిలోని మెట్టుగడ్డ తాండాకు చెందిన బానావత్ శారధ భర్త తుల్జా నాయక్ గురువారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది.సంఘటన సంబంధించిన వివరాల ప్రకారం మెట్టుగడ్డ తాండాకు చెందిన బానావత్ శారధ భర్త తుల్జా నాయక్ తన తల్లితో పాటు చౌడూర్ గ్రామానికి డిసెంబర్ 30వ తేదీన తన తల్లి కోటమ్మకు ఫించన్ కోసం వెళ్లే సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెనకనుండి వచ్చి చౌడూర్ గ్రామానికి ఎలా వెళ్లాలి అని అడుగుతూ తనమెడలో ఉన్న పుస్తెల తాడును ఎత్తుకెళ్లారని పోలీసులకు మహిళ ఫిర్యాదు చేసింది.శారధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలన



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఏమైనా పొరపాటులు జరిగాయని అని తెలుసుకోవడానికి గురువారం జిల్లా పీడీ హౌసింగ్ సంగప్ప, హౌసింగ్ ఏఈ రాజవర్ధన్ రెడ్డి మంచాలకట్టలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే యాధృచ్ఛికంగా పారదర్శకంగా ఉండాలని నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్విని, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్రి ఇంప్రా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోడేరు

కోడేరు మండలం ఠాకూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఈర్లకుంట తండా గ్రామానికి చెందిన మూడావత్ నరసింహ నాయక్ హైదరాబాద్ పట్టణంలోని పటాన్ చెరువు ఇస్నాపూర్ యందు శ్రీచక్రి ఇంప్రా డెవలపర్స్ క్యాలెండర్ మేనేజింగ్ డైరెక్టర్ మూడావత్ నరసింహ నాయక్, శ్రీనునాయక్ ల ఆహ్వానం మేరకు గురువారం మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా వెంచర్స్, కాంట్రాక్ట్, బిల్డర్స్ అందరూ కూడా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతాం..

- నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,
  కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..
- వెల్దండ ఎస్బిఐ బ్యాంక్, సింగిల్ విండో బ్యాంక్ తనిఖీ



నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతామని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్, సింగిల్ విండో సొసైటీని ఎంపీ , ఎమ్మెల్యే తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా బ్యాంకులలోని రైతుల కు ఎంతమందికి రుణమాఫీ వర్తించింది, ఇంకా ఎంతమందికి రుణమాఫీ కావాల్సి ఉంది, ఈ కారణం చేత ఆ రైతుకు రుణమాఫీ కాలేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పొప్పుల ద్వారా ఆగిపోయిన రైతుల రుణమాఫీ కోసం అవసరమైన డాటాను నమోదు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ప్రధానంగా వెల్దండ సింగిల్ విండోలో 1300 మంది పైగా రైతులకు రుణమాఫీ ఎందుకు జరగలేదని బ్యాంక్ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం అడిగిన వెంటనే బ్యాంకు అధికారులు అవసరమైన రైతుల డేటాను అందించాలని సూచించారు. వెల్దండ ఎస్బిఐ బ్యాంకు ఉన్న భవనం నుండి మరో భవనానికి తరలించాల్సిన అవసరం ఏముందని బ్యాంకు ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. 15 ఏళ్లకు కొనసాగుతున్న బ్యాంక్ ఇక్కడే కొనసాగించే విధంగా బ్యాంక్ అధికారులు చొరవత చూపాలని అవసరమైతే యజమానితో మరింత మరమ్మత్తు పనులు చేయించుకోవాలని సూచించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజు కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, నాయకులు జంగయ్య యాదవ్, నారాయణ, అలీ, మండల నాయకులు రషీద్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం

- పాఠశాలకు మైక్ సిస్టం, బ్యాగులు వితరణ చేసిన దాతలు
- మండల విద్యాధికారి జయరాములు



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. గురువారం పెబ్బేరు పురపాలక పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి సహకారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కంబపాటి లక్ష్మీనారాయణ మైక్ సిస్టం సెట్టును పాఠశాలకు వితరణ చేశారు. కొండ లక్ష్మీకాంత్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు 95 మందికి బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ పాఠశాల విద్య అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులతో పాటు అధ్యాపక బృందం విశిష్ట సేవలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విషయంలో వారి సేవలు అమోఘమన్నారు. వారి కృషి వల్లే పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం అందించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. మునుముందు కూడా ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకు పోయేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులతో పాటు, ఏ ఏ పీ సి చైర్ పర్సన్ బాలేశ్వరమ్మ ,ఉపాధ్యా యులు రవికుమార్, నాగిరెడ్డి, రజిత, విశ్రాంత కానిస్టేబుల్ సుదర్శన్ రెడ్డి, సామాజికవేత్త గోవర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు కృష్టారెడ్డి, నేష రాములు, టైలర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ -కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. పట్టణంలోని పలు వార్డులలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జమ్ముల శ్రీకాంత్, పడకండి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స.హ.చట్టం రక్షణ సమితి ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణంలో స్థానిక విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ మహమ్మద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శీతాకాల స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స.హ. చట్టం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్, కార్యవర్గ సభ్యులు సుకుమార్, ప్రకాష్, మైనుద్దీన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

- పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- డీఈవో రమేష్ కుమార్





నవతెలంగాణ-వెల్దండ

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా సబ్జెక్ట్ ఉపాధ్యాయులంతా కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బీ గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పరిశీలించారు. డీఈఓ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉపాధ్యాయుల కృషివల్లే ప్రభుత్వ పాఠశాలల విద్య బలోపేతం అవుతుందని, ఆత్మసాక్షిగా, పట్టుదలతో పనిచేస్తే పాఠశాలస్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయేతరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో నాగర్‌కర్నూలు జిల్లా ఉత్తమ స్థానంలో నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది ఉన్నతమైన స్థానాలు అధిరోహించారని, ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే విద్యార్థుల గొప్పతనాన్ని ప్రదర్శనలని, విద్యార్థుల ఫలితాలు అందరికి తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలాగా చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల వారాంతపు టెస్టులు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలని, ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సెలవుపై వెళ్తున్న ఉపాధ్యాయుడు ముందస్తుగా సెలవులను మంజూరు చేయించుకోవాలని సూచించారు. ప్రతి మూడో శనివారం జరిగే పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పిల్లల యాక్టివిటీస్‌ని తెలియజేయాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని డీఈఓ పరిశీలించారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని అందజేయాలని ఆదేశించారు. కస్తూరిబా, మోడల్ పాఠశాలలో విద్యార్థుల వసతులను పరిశీలించారు. స్టోర్ రూమ్లలో ఉన్న వస్తువులను, బియ్యం, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు పొందాలని డీఈఓ విద్యార్థులకు సూచించారు. డీఈఓ వెంట వెల్దండ ఎంఈఓ చంద్రుడు నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



శంకరమ్మ పేటలో పశువుల దొంగలు

- ఎంత వెతికిన దొరకని వైనం...
- విలవిలలాడుతున్న రైతు రంగం కొండన్న...



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం శంకరమ్మ పేట గ్రామంలో గురువారం రాత్రి పశువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆ గ్రామానికి చెందిన పశువుల యజమాని, రైతు రంగం కొండన్న ఆవేదన వ్యక్త పరిచారు.బుధవారం నాడు పశువులను కట్టేసిన రంగం కొండన్న గురువారం ఉదయం తన కొట్టం దగ్గరికి వెళ్లి చూడగా... రెండు ఆవులు,ఒక ఎద్దు అదృశ్యమైనట్లు తెలిపారు. మదనాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శేఖర్ రెడ్డి ఫిర్యాదు తీసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారన్నారు.గ్రామస్తుల సహకారంతో పశువులను ఎంత వెతికినా దొరకలేదని కన్నీరు మున్నీరయ్యారు.సంతలు జరిగిన చోటల్లా చూసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. దొంగలు తీసుకెళ్లిన పశువుల విలువ దాదాపు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. ఎవరికైనా పశువుల జాడలు తెలిసినా తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫోన్ రికవరీ

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు.,ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామానికి చెందిన పెద్ద అంజలన్న, గత నెల 18న మూలమల్ల నుండి ఆత్మకురు కు బైక్ వస్తుండగా ఫోన్ పడిపోయింది. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ,పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెర్చ్ చేసి ఆఫోన్ ఒంగోలు నుండి రికవరీ చేసి, గురువారం బాడితుడు పెద్ద అంజలన్న కు ఎస్సై నరేందర్ అప్పగించారు.

తపస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- వీపనగండ్ల



చిన్నంబాయి మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయం దగ్గర తపస్ 2025 క్యాలెండర్‌ను ఎంఈఓ గణేష్ కుమార్ ఎంపీడీవో రమణారావు తపస్ మండల అధ్యక్షులు శివ రాముడు, కాంప్లెక్స్ హెచ్ఎం బుసిరెడ్డి జిహెచ్ఎం ం ీ వ ణ వ ు ్మ ఆవిష్కరించారు.కార్యక్రమంలో తపస్ సంఘం నాయకులు విజయవర్ధని, శ్రీలక్ష్మి ,రమణమ్మ అనుష, సాయి కుమారి ,పుష్పావతమ్మ, భరత్ కుమార్, మన్యంకొండ ,గౌతమ్ సాగర్ ,మధు, రవి గణేష్ పాల్గొన్నారు

సీఎం సహాయనిది చెక్కు అందజత



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాయితి మధుకర్ రెడ్డి పేరిట మంజూరు అయిన రూ.34వేల సీఎం సహాయని దీక్షకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాసింగ్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజయ్ కుమార్ యాదవ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, నారాయణ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, అలీ, దుబ్బ తండా శ్రీను నాయక్, వరికుప్పల ఆంజనేయులు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-వంగూరు

మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రమౌళి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ కమిషన్ సభ్యులు మాజీ జడ్పీటీసీ కేవీఎన్.రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజు, శ్రీను, నాగయ్య, మొగులు నాగరాజు తదితరులు ఉన్నారు.

ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్‌ను ప్రారంభం

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో గురువారం ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్‌ను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్ ప్రారంభంతో స్త్రీలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి కురుమయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మిద్దె నాగేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, ఆది సోమనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

సర్వే నెంబర్ 293లోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని నాగర్‌కర్నూల్ రోడ్డులో ఈద్గా దగ్గర ఉన్న 293 సర్వే నెంబర్‌లోని 4 ఎకరాల 32 గంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యం లో ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ ఎల్.దేశ నాయక్ మాట్లాడారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ గైరాను భూమిని స్వాధీనం చేసుకొని సొమ్ము చేసుకోవాలని ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారనీ, ఆ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్మడానికి ప్రయత్నిస్తూ భూమిని ప్లాట్ల కొరకు చదును చేస్తున్నారన్నారు. 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1954 నుంచి 2013 వరకు ముమ్మాటికి అది ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డులు చెబుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు రికార్డులు తారుమారు చేసి వారి సొంత లాభాల కొరకు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారనీ ఆరోపించారు. దీనిపై అచ్చంపేట ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ స్పందించి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. అధికారులు స్వాధీనం చేసుకోకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ఆ భూమిలో గుడిసెలు వేసి పేదలకు పంచే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, బల్మూరు మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, సీనియర్ నాయకులు బి.రాములు తదితరులు పాల్గొన్నారు

సర్వే నెంబర్ 293లోని భూమిని చర్చికి కేటాయించాలని ఆర్డీవోకి వినతి



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని సర్వే నెంబర్ 293 లోని 4 ఎకరాల 32 గుంటల భూమి ని చర్చికి కేటాయించాలని వలపట్లకు చెందిన ఎంబి.చర్చి వారు గురువారం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. 1952లో సీయోను ఎంబి.చర్చి నిర్మించారు. అప్పట్లో యూసఫ్ పంతులు వ్యక్తి పాస్టర్‌గా ఉన్నారు. చర్చి నిర్మాణం కోసం అప్పట్లో ప్రభుత్వం స్థలం కేటాయించారు. చర్చి పేరు మీద రిజిస్ట్రేషన్ సాధ్యం కాకపోవడంతో యూసఫ్ పంతులు పాస్టర్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. క్రమంగా భూముల రేట్లు పెరగడంతో ఈ భూమిపై కొందరి నాయకులకు కన్నుపడి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. తిరిగి చర్చి పేరు మీదకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, జాన్ రాజు, సిమోన్, సుందర్రాజు, అనిల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్ తీరుపై తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల తహసీల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారికి భూములపై వివిధ కారణాలు చెప్పి డబ్బులు అడుగుతూ అవినీతికి పాల్పడుతూ రెండు, మూడు రోజులుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని, గత నెల 30 తేదీన కంసానిపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్, పలువురు వినతిపత్రం ద్వారా తహసీల్దార్ ప్రమీలకు ఫిర్యాదు చేశారు. భూమి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకున్న రిజిస్ట్రేషన్ నిర్లక్ష్యంపై ధరణి ఆపరేటర్‌ను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నాడని ఒక రిజిస్ట్రేషన్‌కు మూడు వేల చొప్పున వసూలు చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తహసీల్దార్ స్పందించి ధరణి ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తహసీల్దార్‌ను చరవాణిలో వివరణ కోరగా.. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన వారిపట్ల డబ్బులు తీసుకుంటున్నట్లు నిజమైన ఆధారాలు ఏమీ లేవు. నా దృష్టికి రాలేదు. కార్యాలయంలో సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడకుండా దృష్టి పెడతానని తహసీల్దార్ ప్రమీల అన్నారు. స్పందించిన ధరణి ఆపరేటర్ మాట్లాడుతూ వినతిపత్రంలో పేర్కొన్న అంశాలు నిజమైనవి కావని రిజిస్ట్రేషన్ కాస్త ఆలస్యం అయినందుకే నాపై తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారని తెలిపారు.

ప్రతి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని ప్రతి పాఠశాలలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలను జరపాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు నెహ్రూ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని అదే ప్రతి ఒక్కరికి తెలుసని వారు తెలిపారు. కాబట్టి జనవరి సావిత్రిబాయి పూలే జయంతిని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని కోరారు. సామాజిక సేవ చేసిన వారిని స్మరించుకోవడం మన బాధ్యతని ప్రధాన కార్యదర్శి రాజా అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర పిలుపు మేరకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడానికి టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో 5గంటలకు కార్యక్రమం జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తిమ్మాజిపేట

టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన విద్యాభివృద్ధికి ప్రభుత్వ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, కేజీబీవీ, పీఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, జీవో 317 బాధితులు అందరికి న్యాయం చేయాలని సీపీఎస్ విధానం రద్దు చేయాలనీ, పీఆర్సీ పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.నసీర్, రాధకృష్ణ, గౌరవ సలహాదారుడు రాములు, మండల ఉపాధ్యక్షులు ఆర్.హరిక, ఎల్లయ్య, కార్యదర్శులు సమీర్, కురుమయ, ఉపాధ్యాయులు సామసన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీ 13వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ సత్యం గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ కృషి వల్ల పట్టణ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో ప్రస్తుతం పట్టణంలోని పలువార్డు లలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ పనులు నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సత్యం సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్ కేటీఆర్ మంజూరు చేసిన 10 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధుల వల్ల కల్వకుర్తి పట్ట ణం అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడ మే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఎక్కడ ఏ సమస్య ఉన్న తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సైదులు గౌడ్, తహేర్ అలీ, సూర్య ప్రకాష్ రావు, నాయకులు రామస్వామి, ప్రదీప్, మల్లేష్, వెంకటేష్, జకీర్, మొహ్మద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతానికి అనుకొని ఉన్న మొల్ల చింతలపల్లి, ఎర్రగట్టు బొల్లారం, అంజనగిరి గ్రామాలలో ఉండే ప్రజలకు అడవుల్లో అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికాలు ముజీబ్ గోరి, నీలేష్, బయన్న మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో పశువుల, గొర్రెల కాపరులు ఎవరూ కూడా వెళ్లొద్దని అడవిలో ఎవరైనా మంటలు పెట్టినచో అటవీ చట్టం-1967 వన్య ప్రాణి సంరక్షణ చట్టం-1972 ప్రకారం అటవీకి నిప్పు పెట్టడం నేరం, కావున అడవి ప్రాంతానికి అనుకొని ఉన్న గ్రామస్తులు అటవీ సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలోకి అగ్గిపెట్టెలు కానీ, ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు తీసుకువెళ్లకూడదని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీట్ అధికారులు లక్ష్మయ్య, నవీన్, కిరణ్, నాగార్జున, మహేష్, బేస్ క్యాంపు వాచర్లు, మొల్ల చింతలపల్లి గ్రామ సర్పంచ్ రాజు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లను అమలు పరచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-బిజినేపల్లి

సివిల్ సప్లై హమాలీల ఎగుమతి, దిగుమతి రేట్లు ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు కనుగుణంగా ఏరియర్స్ చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. జనవరి 1 నుంచి తెలంగాణ రాష్ట్రం మొత్తం సివిల్ సప్లై కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని ఈ సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణంగా మద్దతిస్తుందని తెలిపారు. బిజినపల్లి మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ గోదాం దగ్గర నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ పౌరసరఫలాల సంస్థ, జీసీసీ హమాలీల వేతన విధానాన్ని వెంటనే అమలు పరచకపోతే జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీలందరూ సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సివిల్ సప్లైస్, జీసీసీ హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం-2023 డిసెంబర్‌తో ముగిసిందని, 2024, 2025 నూతన రేట్లు ఒప్పందాన్ని కోరుతూ హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్ల ప్రస్తుతం ఉన్న రూ.26 నుంచి రూ.29లుగా అనగా 3 రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి అమలు చేస్తామని ఏరియాస్‌తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లించిన వేతనంపైన రూ.1000 అదనంగా పెంచుతామని, బోనస్ రూ.6,500 నుంచి రూ.7500లకు యూనిఫామ్ సిస్టింగ్ చార్జి రూ.1300 నుంచి రూ.1600 వరకు దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్‌కి రూ.800 నుంచి రూ.900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జేసీసీ హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని, ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్నా జరిగిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, హమాలి యూనియన్ నాయకులు శంకరయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.





కల్వకుర్తి టౌన్ : సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ లంగాణ సివిల్ సప్లై, జీసీసీ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోదాం హమాలీల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, నాయకులు జంగయ్య, బీరయ్య, యాదయ్య, పర్వతాలు, కృష్ణ, నరేష్, మల్లేష్, కేవీపీఎస్ కల్వకుర్తి మండల నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : సివిల్ సప్లై గోదాములలో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు మద్దతుగా గురువారం ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘం రైతు సంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు జంగయ్య, చంద్రయ్య, బక్కయ్య, తిరుపతయ్య, రాము, మహిళా కార్మికురాలు ప్రజాసంఘాల నాయకులు ఎల్.దేశ్యా నాయక్, ఏ.నిర్మల, ఎండి.సయ్యద్, బి.రాములు పాల్గొన్నారు.



పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పాదిల రామయ్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పాదిల రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పురపాలక సంఘం మేనేజర్‌కు వినతిపత్రం ఇచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పురపాలక సంఘ పరిధిలో ఉన్న గ్రామాలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా పదేండ్ల కాలాన్ని పదవులు కాపాడుకోవడానికి సరిపోయిందని అన్నారు. అనేక గ్రామాల్లో ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పునాదులకే పరిమితమయ్యాయన్నారు. నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పథకాన్ని నీరుగార్చడమేనని ఆయన అన్నారు. నాగర్‌కర్నూల్ పురపాలక పరిధిలో ఉన్న గ్రామాలు, పట్టణంలో దాదాపు 5వేల మంది కిరాయి ఇళ్లల్లో నివసిస్తున్నారని, మరి ప్రభుత్వం ప్రకటించిన 3,500 ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికి చాలా మందికి సొంత స్థలాలు లేక ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రకటించిన ఇండ్ల శాతాన్ని పెంచాలని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గుంపల్లి అశోక్, మధు,సుల్తాన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ చెత్త తొలగింపు



స్పందన

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం సీబీ తాండలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త రోడ్డుపై పారుతున్న మురుగునీరు పట్టించుకోండి సార్ అనే కథనాన్ని నవ తెలంగాణలో గురువారం ప్రచురించగా స్పందించిన ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీలో పేరుకపోయిన చెత్తను తొలగించి ప్రజల సమస్యను పరిష్కరించేలా పనులు చేపట్టారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు నవతెలంగాణకు అభినందనలు తెలిపారు.

వాస్తవ లబ్ధిదారులకు అన్యాయం తగదు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ



నవతెలంగాణ-కోడేరు

గత సంవత్సరం ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులు తీసుకొని లబ్ధిదారులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో భాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. అయితే దరఖాస్తుకు రసీదు పొందినప్పటికీ వారు తమ ఇండ్లు, పెన్షన్లు, కరెంట్ బిల్లులు, గ్యాస్ కనెక్షన్ బిల్లులు అమలు కాక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరిట అధికారులు ఇంటి ముందరికి వస్తే దరఖాస్తు ఇచ్చినట్లు రసీదు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో పేరు లేకపోవడంతో తాము ఏం చేయలేమని అధికారులు నిరాసక్తత వ్యక్తం చేయడంతో వాస్తవ లబ్ధిదారులు తమకు ఇండ్లు రావేమోనని ఆందోళన చెందుతున్నారు. కరెంటు బిల్లులు 200 యూనిట్లకన్నా తక్కువ వస్తున్నప్పటికీ చాలామందికి జీరో బిల్లు రాకపోవడంతో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ ఉండి రూ.500 ప్రభుత్వం ఇచ్చే లబ్ధిని పొందడం కోసం దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్నప్పటికీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు లేదనే సాకుతో చాలామందికి అధికారులు మొండి చేయి చూపిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు కాలేదన్న సాకుతో వాస్తవ లబ్ధిదారులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి, కరెంటు జీరో బిల్లు రావడానికి, గ్యాస్ కనెక్షన్ బిల్లులు అమలు చేయడానికి గ్రామ పంచాయితీ కార్యదర్శికి అధికారం యిచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

కళాశాలకు అనదపు కోర్సులు అవసరం

- డిగ్రీ కళాశాల ప్రినిపాల్ పి.రాములు
- పీయూ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లను కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు అధ్యాపక బృందంతో కలిసి గురువారం పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.చెన్నప్పలను వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు మాట్లాడుతూ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం అటానమస్ హోదా లభించిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం పూర్తి చేయించడం జరిగిందని, త్వరలోనే పరీక్షా ఫలితాలను విడుదల చేయాల్సి ఉందని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు వివరించారు. వారితో మాట్లాడుతూ మా కళాశాలకు అదనపు కోర్సులు అవసరమని, అదేవిధంగా విద్యార్థులకు వసతి గృహం కూడా అవసరమని వారి దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలను 60ఏళ్ల క్రితం సుబ్బయ్య స్థాపించడం జరిగిందని, ఈ కళాశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంతోమంది విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు. కళాశాలను పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, కావున కళాశాలకు కావాల్సిన అన్ని వసతులను, గ్రాంటులను మంజూరు చేస్తూ కళాశాల అభివృద్ధికి సహకరించాలని వారిని కోరారు. దీనికి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు సానుకూలంగా స్పందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ కవిత ఉన్నారు.

జిల్లెల్ల గ్రామంలో కరెంట్ సమస్యలకు మోక్షం

నవతెలంగాణ-కల్వకుర్తి

మండల పరిధిలోని జిల్లా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తెలిపారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గ్రామంలో పలుచోట్ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, కొత్త విద్యుత్ లైను తదితర పనుల కోసం ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశాడని ఆయన తెలిపారు. గ్రామంలో చాలా సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కరెంట్ స్థంబాలు, కరెంట్ వైర్లు కాలం చెల్లాయి. గాలి వాన వస్తే ఎప్పుడు ఎక్కడ కరెంట్ వైర్ తెగిపడుతుందో ఎవరికి అపాయం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో గ్రామంలో కరెంట్ లైన్లు వున్నాయి. ఇట్టి విషయం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లెల్ల గ్రామంలో కాలం చెల్లిన కరెంట్ స్తంభాల స్థానంలో నూతన కరెంట్ స్తంభాల ఏర్పాటుతో పాటు కరెంట్ వైర్ల రీ ఫిట్టింగ్‌కు, గ్రామంలోని బోర్‌కు త్రీ ఫేస్ కరెంట్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్రామ చివరన గల పోచమ్మ గుడి దగ్గర సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయుటకు ఎంత నిధులు అవసరమో నిధులు మొత్తం తన ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేశారు. అలాగే ఇప్పటికే గ్రామంలోని సీసీ రోడ్లకు, స్ట్రీట్ లైట్లకు కోటి రూపాయలు మంజూరు చేశారు. అడిగిన వెంటనే ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ధన్యవాదాలు తెలిపారు.



ఓపెన్ స్కూల్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ఓపెన్ స్కూల్ (టాస్)లో చదివే అభ్యర్థులకు సంబంధించిన పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ప్రకటించారని, ఈ ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ చదివేవారు ఏప్రిల్, మే నెలలో రాసే ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం జనవరి 9వ తేదీ నుంచి జనవరి 22వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుందని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము రూ.25 ఆలస్య రుసుముతో ఈ నెల 29 వరకు, రూ.50 అలస్య రుసుముతో ఫిబ్రవరి 3వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు హాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు డీఈఓ తెలిపారు. మరిన్ని వివరాలకై జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ శివకుమార్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.


నిజాయితికి నిలువెత్తు నిదర్శనం..

కుచుకుళ్ల దామోధర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి

- లోకల్ బాడీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచి ప్రజల హృదయాలలో నిలచి
- ఆదర్శమైన రాజకీయాలు.. అంచనాకు మించి ప్రజల ఆదరణలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పడిపోతున్న రాజకీయ విలువలు అంతరించిపోతున్న నీతి నిజాయితీ కనుమరుగవుతున్న పారదర్శకత మనకు ఇప్పుడు రాజకీయాలలో దర్శనమిస్తాయి. ప్రేమతో ప్రజాసేవతో ప్రజల మనుసును గెలవొచ్చని నిరూపించారు ఆ ఇద్దరు రాజకీయ నాయకులు. ఒకరు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి అయితే మరొకరు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. వీరిద్దరి పట్టుదల ప్రజలలో మమేకమైన చేస్తున్న సేవాతత్పరతతో దశాబ్ద కాలంగా వీరు ప్రజల మధ్యనే ఉంటున్నారు. ఒకరు దేశాన్ని విజ్ఞానం వైపు నడిపే విద్యారంగం నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి వస్తే. మరొకరు మాజీ మంత్రి మహేందర్‌నాథ్ నాకు ఆదర్శమూర్తి అంటూ నిష్పక్షపాతంగా నిరాడంబర జీవితం గడుపుతున్న కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి. వీరి జీవితం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. కొత్త సంవత్సరం సందర్భంగా నూతనంగా వచ్చే రాజకీయ నాయకులకు వీరి జీవితం ఆదర్శంగా నిలుస్తోందని ప్రత్యేకంగా చెప్పవల్సిన అవసరం లేదు. దేశాన్ని విజ్ఞానం వైపు నడిపి అనేక ప్రయోగాల దిశగా శాస్త్ర సాంకేతి రంగంలో విజయాలను విద్యార్థులచేత ఆకలింపు చేయించే విద్యారంగం నుంచి వచ్చిన కసిరెడ్డి నారాయణరెడ్డి 20 ఏళ్లపాటు విద్యాసంస్థలను నడిపారు. పేదవారికి సైతం విద్య అందించడంలో ఆయన అనేక మందికి ఫీజు విషయంలో వెసలుబాటు కల్పించారు. విద్యారంగంలో ఉంటే తాను పరిమితమైన సేవలే చేస్తానని అందుకే విశాలమైన సేవలందించేందుకు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మొదట రాజకీయ పార్టీ అయిన బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా టికెట్ ఆశించారు. అయితే అప్పటికే ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ వత్తడి వల్ల కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ రాలేదు. తర్వాత వెంటనే లోకల్‌బాడీస్ నుంచి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వగా ఆయనను ప్రజలు గెలిపించారు. ఆ తర్వాత రెండోసారి కూడా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. అయినా.. ఎమ్మెల్యేగా గెలిస్తేనే విశాలమైన సేవలు అందించవచ్చన్న దృఢ సంకల్పం సడలలేదు. బీఆర్ఎస్‌లో టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్‌లో చేరి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. నాడు ఎమ్మెల్సీగా నేడు ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా పాలన అందిస్తున్నారు. వీరి దక్షతకు నియోజకవర్గ ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఎంతటి దగ్గరి వ్యక్తులు వచ్చినా.. చట్టానికి అతీతంగా ఆయన పనులు చేయనని చెప్పడం అనేకసార్లు మనకు బోధపడింది. అవినీతి, అక్రమాలు ఆయన ధరిని చేరనీయడు. అందుకే ఈ ప్రాంత ప్రజలు ఆయనను రెండుసార్లు ఎమ్మెల్సీగా ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించి రాజకీయ విలువలను కాపాడారని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో నాయకుడు కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చిరపరిచితులు. ఈయన చేసిన సేవలు ఈ ప్రాంత ప్రజలు ఏనాడు మరిచిపోలేనివి. 1981లో మొదటిసారి సర్పంచుగా పోటీ చేసి కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి గెలుపొందారు. అదే ఏడాది సమితి వైస్ ప్రసిడెంట్‌గా 1986లో సర్పంచుగా ఏకగ్రీవంగా గెలుపొందారు. 1990లో ఎంపీపీగా గెలుపొందారు. అనేకసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినా తక్కువ ఓట్లతో ఓడిపోయారు. 2006లో తాండూరు మండలం నుంచి జడ్పీటీసీగా పోటీ గెలిచి జడ్పీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రెండు పర్యాయాలు ఎమ్మె ల్సీగా గెలిచారు.తూడుకుర్తి కంటి ఆస్పత్రి, భార్య సౌభాగ్య పేరుతో ఓ కాలనీ, తాడూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకు స్థలం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలలో అరుదుగా రాణిస్తారు. చివరికి ఆయన కుమారుడు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి 2024లో మర్రి జనార్ధన్‌రెడ్డిని ఓడించి గెలిచారు. నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకునే దామోదర్‌రెడ్డి లాంటి వ్యక్తులు అరుదుగా రాణిస్తారని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



అవినీతిని ధరికి చేరనివ్వను..

నేను విద్యారంగంలో రెండు దశాబ్దాలుగా పనిచేశాను. బడుగు బలహీన వర్గాల వారికి అనేక రకాలుగా సేవలు అందించి ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దాను. ఇప్పుడు రెండు సార్లు ఎమ్మెల్సీగా ఈసార ఎమ్మెల్యేగా గెలిచాను. అయినా.. ప్రజాసేవ తప్ప నా సొంత అవసరాల కోసం ఏనాడు పనిచేయలేదు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా రాజకీయాలు చేయాలన్నదే లక్ష్యంగా కృషిచేస్తున్నా.

\- కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, కల్వకుర్తి.

సేవ చేయడం మాజీ మంత్రి, బీఆర్.అంబేద్కర్ వల్ల వచ్చింది..

మాది వ్యవసాయ కుటుంబం. నేను మా సొంత వ్యవసాయ భూములు ఆస్పత్రి, ప్రభుత్వ కళాశాలకు ఇచ్చాను. మా భార్య సౌభాగ్య పేర ఒక కాలనీ ఏర్పాటు చేశాను. సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రజాసేవ చేశాను తప్పా. నేను ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడి డబ్బులు సంపాదించలేదు. సేవ చేయడం మాజీ మంత్రి మహేంద్రనాథ్, బీఆర్.అంబేద్కర్ వల్ల వచ్చింది. పారదర్శక పాలన అందించడమే నేను లక్ష్యంగా ఎంచుకున్నాను.

\- కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ, నాగర్‌కర్నూల్.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు...
ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : డీఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎస్పీ ఎస్.లింగయ్య అన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించబడుతున్న ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ వారీగా నిర్వహించే విధుల గురించి చర్చించి తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించడం, వారికి పునరావాసం కల్పించి, చట్టపరమైన హక్కులు, రక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు కలిసికట్టుగా పనిచేసి బాల కార్మికులులేని జిల్లాగా తీర్చిదిద్దాలని, అందుకు కట్టుబడి పని చేయాలని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, తదితర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గల్లంతైన, బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాథులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్య అని, పిల్లల భవిష్యత్తును రక్షించడం ద్వారా సమాజంలో ఒక శక్తివంతమైన మార్పును తీసుకురావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల హక్కులను కాపాడుతూ వారి భవిష్యత్ మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మురళీ, సునిత, డీఈవో గోవిందరాజులు, సీడబ్ల్యూసీ మెంబర్ యాదయ్య డీసీపీఓ తిరుపతయ్య చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ నరసింహ, మెడికల్ డిపార్ట్మెంట్ నరసింహ రావు,లేబర్ డిపార్ట్మెంట్ తిలక్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..
ఎమ్మెల్యేకు వినతి

నవ తెలంగాణ - ఊట్కూర్

ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఊట్కూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీ భవనంకు, ఆంజనేయ స్వామి దేవాలయంకు రైతు వేదిక భవనం సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మురికి కాలువల సరిగ్గా లేక ఇబ్బందికరంగా మారిందని, ప్రత్యేక నిధులతో సీసీరోడ్లు, మురికి కాల్వాల నిర్మాణం నిర్మించేటట్లు చూడాలని కోరారు. కాలనీలో నిరుపేదలు ఎక్కువ ఉన్నారని, వారికి ఇంద్రమ్మ ఇల్లు, పింఛన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొక్కు శంకర్, బి నారాయణ, తిమ్మప్ప, కొక్కు లింగం, కొండల్ గోపాల్, దశరథ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో ..
ఉపాధ్యాయుల పాత్ర కీలకం



- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ - మక్తల్

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పీఆర్ టీయూ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలలో సర్వతోముఖాభివృద్ధి కి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై జనార్దన్ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి లతో పాటు మక్తల్, మాగనూర్, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గ సభ్యులు మహిళా సంఘ బాధ్యులు, సీనియర్ సంఘ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాబోయే రోజులు బహుజనులవే

- మక్తల్ పట్టణ అధ్యక్షులు జీ. రఘుసాగర్

నవతెలంగాణ - మక్తల్

రాబోయే కాలం బహుజనులదేనని జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ మక్తల్ పట్టణ అధ్యక్షుడు జీ. రఘు సాగర్ అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలోని నేతాజీ నగర్‌కు చెందిన ఆంజనేయులు సాగర్ దంపతులకు కుమారుడు రవితేజ, మౌనిక సీఏ కోర్స్ పూర్తయిన సందర్భంగా జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ మక్తల్ పట్టణ అధ్యక్షుడు జీ. రఘు ఆధ్వర్యంలో రవితేజ, మౌనికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనారిటీ ,అగ్రవర్ణాల నిరుపేదలు ఎవరు ఉన్నత స్థానాన్ని అధిరోహించిన వారిని అభినందించడం జరుగు తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అంతేగాక రాబోయే కాలం బహుజనులదేనని చెప్పారు. ఈ కార్యక్ర మంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్, దండు అశోక్,ప్రవీణ్ చారి, భట్టి రాము, రహిమత్, శేఖర్ చారి, చిన్న సాగర్, మంగలి వెంకటేష్, బాల్ రాజ్ సాగర్, వెంకటాద్రి చందాపూర్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ - ఊట్కూర్

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మండల కేంద్రంలో మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు . ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సేవలందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - ఊట్కూర్

ఎమ్మెల్యేను కాను.. ప్రజల సేవకున్ని అని , ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి పనులు చేయటమే తన కర్తవ్యం అని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేను ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల ముందు మాట్లాడడం జరుగుతుందన్నారు. ఊట్కూర్ మండల్ సరస్వతి మండలంగా నిలిచిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉట్కూరు మండలానికి అన్నపూర్ణ మండలంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 69 జీవో ద్వారా భూత్పూర్ లేదా సంఘం బండ బ్యాక్ వాటర్ నుంచి ఉట్కూర్ చెరువుతో పాటు చుట్టుపక్కల అన్ని గ్రామాలకు సాగునీరు అందేవిధంగా మ్యాప్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. ఊట్కూర్ గ్రామ పెద్ద చెరువు నుంచి జయమ్మ చెరువు నీరు చేరి అక్కడి నుంచి వికారాబాద్ వరకు సాగునీరు వెళ్లే విధంగా సర్వే చేయడం జరిగిందన్నారు. మండలంలో పంట పొలాలతో పుష్కలంగా ఉండాలని ఉద్దేశంతో సాగు నీరం దించడం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉట్కూరు గ్రామానికి వచ్చి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మట్టి రోడ్డు ఉన్న గ్రామాలకు బీటీ రోడ్డుగా మార్చడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వీటిలో భాగంగానే నియోజవర్గంలో రూ.15 కోట్లు , ఊట్కూర్ మండలాల్లో రూ.2.50 కోట్లు మంజూర య్యా యన్నారు. నియోజవర్గంలో 5 అంబులెన్స్ ఐదు క్యాంటీన్లు ప్రారంభం చేయడం జరిగిందని, త్వరలో





ఉట్కూర్ మండలానికి 108 అంబులెన్స్ వస్తుందన్నారు. అభివృద్ధిలో తన బాధ్యతగా భావించి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు ఎకరాల స్థలం పోలీస్ స్టేషన్ భవనం ఏర్పాటు కోసం అలాగే గురుకుల పాఠశాల భవనం కోసం ఐదు ఎకరాలు గ్రౌండ్ కోసం స్థలం చూయించాలని, వీటి కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సూచనల సలహాలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఈ సమావేశానికి తానుకూడ హాజరవుతానని తహసీల్దార్ చింత రవి , ఎంపీడీవో ధనంజయ గౌడ్‌కి సూచించారు. స్థలాలు ఏర్పాటు చేస్తే వాటి మంజూరు నిధుల కోసం కృషి చేయ డం జరుగుతుందన్నారు. వెనుకబడిన ఊట్కూర్ మండ లంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేయ డమే తన కర్తవ్యం అన్నారు. ప్రతి మండలానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని , త్వరలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించి నిరంతరంగా విద్యుత్ సరఫరా విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలంలో బీటీ రోడ్లు లేని గ్రామాలుగా తీర్చి దిద్దుతానన్నారు. నియోజవర్గంలో రూ.341 కోట్లతో రుణమాఫీ జరిగిందని, ఇందులో భాగంగానే రూ.72 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు, కాంగ్రెస్ మేని ఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇంద్రమ్మ ఇల్లు పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే కర్తవ్యం అన్నారు. త్వరలో 69 జీవో పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్సీ కాలనీ నాయకులు దళిత సం ఘాల నాయకులు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు అధికారులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ చింత రవి, ఎంపీడీవో ధనంజయ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచులు సూర్య ప్రకాష్ రెడ్డి , భాస్కర్ , కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ గోపాల్ , పార్టీ నాయకులు కొక్కు శంకర్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి , కొక్కు లింగం , మోహన్ రెడ్డి , దళిత సంఘాల నాయకులు దుర్గం శ్రీనివాస్ , ఆర్ హనుమంతు, దశరథ్ , నారాయణ, నాయకులు,కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ' మాచర్ల '

- డ్రైనేజీలు లేక .. రోడ్డుపైనే పారుతున్న మురుగు
- ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారం

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో పలు సమస్యలు తిష్టవేశాయి. సర్పంచ్‌ల కాలం పూర్తయి 11 నెలలు అవుతుంది. దీంతో ప్రత్యేకాధికారులు పాలన కొనసాగిస్తుండడంతో గ్రామానికి వారు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి. దీంతో గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. సమస్యలను స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దాదాపు ఐదువేలకు పైగా జనాభా ఉంది . గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. దాదాపు రెండు నెలల నుంచి మురుగు కాల్వలు, వీధి లైట్లు తదితర సమస్యలను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. వెలగని చోట్ల వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామం రాత్రి వేళలో అంధకారంగా మారుతోంది. గ్రామంలోని జాతర, పండుగలు వచ్చిన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోలేని పరిస్థితి. స్పెషల్ అధికారి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో.. తెలియలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలోని పలు వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలకు నిలయంగా మారుతోంది. దీంతో పలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలయ్యే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెడిపోయింది. దాదాపు రెండు నెలల నుంచి మరమ్మతులకు నోచుకోక పంచాయతీ కార్యాలయం వద్దే నిరుపయోగంగా ఉంది. అయినా పంచా యతీ కార్యదర్శి పట్టిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు నిర్మించకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉంటుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. గట్టు మండలంలోనే చాలా పెద్ద గ్రామం మాచర్ల. ఆదివారం కురగాయల సంత జరుగుతోంది. ఈ సంతకు గట్టు మండలంతో పాటు దాదాపు 60 గ్రా మాల ప్రజలు వచ్చి పోతూ ఉంటారు. ఇప్పటికైనా జిల్లా అధి కారులు గ్రామాన్ని సందర్శించి డ్రైనేజీ కాలువలు, చెత్త సేకరణలతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





సీఎంఆర్ కాలేజీని మూసి వేయాలి

- అలంపూర్ అసెంబ్లీ బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు

నవతెలంగాణ - ఇటిక్యాల

మేడ్చల్‌లో ఉన్న సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలను మూసి వేయాలని బీఎస్పీ అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు డిమాండ్ చేశారు. గురువారం ఇటిక్యాల మండలం వావిలాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. కళాశాల గర్ల్స్ హాస్టల్ బాత్రూంలలో వీడియోలు తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ఈ ఘటనలో యాజమాన్యం కూడా కారకులేనని, యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాల అనుమతులను రద్దు చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని పేర్కొన్నారు. ఆడపిల్లలకు రక్షణలేని కాలశాలలకు యూనివర్సిటీ హోదాలు ఎందుకు అని ప్రశ్నించారు. వీడియోలు తీసిన ఘటనపై టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందినీ కూడా విచారణ చేయాలని అన్నారు. వెంటిలేటర్ నుంచి వీడియోలు తీస్తు న్నారని విద్యార్థులు చెప్పినప్పటికి చులకన చేసి అసభ్య కరంగా మాట్లాడిన వార్డెన్‌పై చర్యలు తీసు కోవాలని అన్నారు. విద్యార్థులకు భరోసా కల్పిం చాల్సిన కళాశాలలలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణం అని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంపై , ఘటనకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకేపోగు భాస్కర్, ఆకేపోగు లక్ష్మన్న, దుబ్బన్న, నాగరాజు పాల్గొన్నారు.



ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ రీజినల్ కార్యదర్శికి ఘన సన్మానం

నవతెలంగాణ - అచ్చంపేట

ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎన్నికైన అచ్చంపేటకు చెందిన వెంకటయ్య ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, విడుదల సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సీఐటీయూ సీనియర్ నాయకులు రాములు, శివకుమార్‌లు గురువారం ఘనంగా సన్మానించారు. నిరంతరం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై నాయకుడిగా పోరాటాలు గుర్తింపు ఉన్న నాయకుడిగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఆర్టీసీ రీజనల్ కార్యదర్శిగా ఎస్ వెంకటయ్య ఎన్నికైన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో అన్ని డిపోలలో ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరుతూ సీఐటీయూ ఎల్లవేళలా సహాయ, సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు అన్నారు.



నీటి సంరక్షణ ,సాగు నివారణపై శిక్షణ



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో రైతు వేదికలో గురువారం నారాయణపేట జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులకు నీటి సంరక్షణ సాగు నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి కొలతలు , నీటిని సంరక్షించే విధానాలపై, నేల ఆరోగ్యం , ప్రకృతి వ్యవసాయంపై జేడీఏ విజయ గౌరీ , ఏడీఏ సునీత , వ్యవసాయ అధికారి అన్నపూర్ణ వివరించారు. బిందు సేద్యం పద్ధతి దాని ప్రాముఖ్యతపై డీజీఎం నేటఫీమ్ ఎం సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ , పరుశురాం తదితరుల పాల్గొన్నారు.

వందశాతం గర్భిణుల నమోదు చేయాలి

- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శైలజ



నవ తెలంగాణ - ఊట్కూర్

గర్భిణుల నమోదు వందశాతం సాధించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి, పీ. ఓ. ఎం. ఎచ్ . ఎస్. డా.శైలజ అన్నారు. మండల కేంద్రంలోని పీ హెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల పరీక్షలు , పెండింగ్ వ్యాధినిరోధక టీకా లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని , హెచ్ఎంఐఎస్ డాటా తదితర వాడిని ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించారు. ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని నూతనంగా నియామకమైన వైద్యాధికారికి సూచి ంచారు. ఈ కార్యక్రమంలో డా. సంతోషి, వైద్యాధికారి డాక్టర్. భవానీ ఎం. ఎల్. హెచ్. పీ. ఆరోగ్యవిస్తరణ అధికారి విజయ్ కుమార్ , పర్యవేక్షకులు నరసి ంహులు , నర్సింగ్ ఆఫీసర్ - నాగమ్మ రాజశ్రీ , ఫార్మసిస్ట్ శ్రీనివాస్ , ఎల్. టీ. నరేష్ , ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ,కవిత,మహేశ్వరి,సుజాత,శైలజ పాల్గొన్నారు.

సర్వేలో తప్పులు జరగకుండా చూస్తున్నాం

- ఎంపీడీవో ధనంజయ గౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మండలంలో తప్పులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ధనంజయ గౌడ్ అన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి తమ దృష్టికి వచ్చిన సమస్య లను తన వంతుగా పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన గురువారం నవ తెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవ : మండలంలో ఇంద్రమ్మ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తు వచ్చాయి. ?

ఎంపీడీఓ : మండలంలో 140,72 ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు వచ్చాయని పేర్కొన్నారు

నవ : సర్వేల లో ఎంతమంది సిబ్బందిని నియమించారు. ?

ఎంపీడీఓ: సర్వేలో మొత్తం 48 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

నవ : ఎన్ని ఇండ్ల సర్వే పూర్తి అయ్యాయి ఎంత శాతం అయింది. ?

ఎంపీడీఓ : ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 12578 దరఖాస్తులను పూర్తి చేయడం జరిగింది. దాదాపు 89 శాతం చేసినట్లు పేర్కొన్నారు.

నవ : మండలంలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి ?

ఎంపీడీఓ : మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉన్నాయి

నవ : ఎన్ని వార్డులు ఉన్నాయి ?

ఎంపీడీఓ : 220 వార్డులు ఉన్నాయి.

నవ : ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ?

ఎంపీడీఓ : మండల వ్యాప్తంగా 220 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

పీఆర్‌టీయూ..
తెలంగాణ జిల్లా కన్వీనర్‌గా జమున



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా మహిళా కన్వీనర్‌గా జమున నియామకమయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జమున గద్వాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. తన నియామకానికి కృషి చేసిన హర్షవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిమ్మప్పలకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానం రద్దు తన మొదటి ప్రాధాన్యత అని అన్నారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతానని పేర్కొన్నారు.

హమాలీ కార్మికులను..
ఆర్థిక ఇబ్బందులకు గురిచేయొద్దు : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా, నూతన రేట్ల పెంపు జీవో విడుదల చేసి,పెంచిన రేట్లను అమలు చేసి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం గద్వాల స్టాక్ పాయింట్ వద్ద సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు పోరాటాలు చేసిన సందర్భంగా బోనస్ రూ.6500 నుంచి రూ.7500లకు పెంచి ఇస్తామని, నూతన రేట్ల అమలు తదితర అనేక హామీలను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. హామీ ఇచ్చి మూడు నెలలు పూర్త యిన ఇప్పటివరకు కనీసం జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా నడుస్తుందని, అటువంటి వారికి న్యాయం చేయాల్సింది పోయి వారిని ఇంకా శ్రమ దోపిడీ గురి చేయడం సరైంది కాదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ వారి కుటుంబాలను రోడ్లపైకి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల విలువైన ప్రజా ధాన్యాన్ని వృథా చేస్తున్న పాలకులు ఉత్పత్తి మూలమైన శ్రామి కులను మరిచిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ కృష్ణ , నాయకులు నరేష్, గోవిందు, ఆంజనేయులు, నంద కిషోర్, సహదేవుడు, మల్లన్న, చిన్న హనుమన్న, సాయమ్మ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి పాటుపడదాం

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జునగౌడ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కలెక్టర్ ఆదేశాలు పాటిస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడదామని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా సమీకృత భవన్‌లో ఏర్పాటైన నూతన సంవత్సర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మన జిల్లాకు ఉత్తమమైన కలెక్టర్ రావడం మనకు అదృష్టమని, ఇటు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయుటకు క్రిందిస్థాయి ఉద్యోగులను పనులు అప్పచెప్పి చేయించుటలో వారికి క్రింది స్థాయిలో సమస్యలు వస్తే వెనువెంటనే నివృత్తి చేసే మంచి అధికారి అని అన్నారు. ఉద్యోగులు , ఉద్యోగ సంఘాలు అంటే చాలా గౌరవం అని , సమస్యలు ఉంటే సమయం ఇచ్చి విని పరిష్కరించే వారిని ఇలాంటి ఉత్తమ కలెక్టర్ కింద మనం ఉద్యోగులం పని చేయడం గర్వకారణం అని అన్నారు.అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అదనపు కలెక్టర్లకు మెమెంటో అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి బీజపూర్ ఆనంద్, టీఎన్జీఎస్ కేంద్ర సంఘ కార్యదర్శి ఎస్ భీమన్న , తెలంగాణ గెజిటెడ్ అధికారుల జోగులాంబ జిల్లా సహాధ్యక్షులు కటారి వెంకట రాజారెడ్డి సంఘం టీఎన్జీఎస్ జోగులాంబ జిల్లా కోశాధికారి విష్ణు, జిల్లా సంస్కృతిక కార్యదర్శి మురళి , జిల్లా కార్యవర్గం సభ్యురాలు అలివేలు ,మంగమ్మ ,సుధీర్ గౌడ్ , బద్రునిషా బేగం , పరశురాముడు, బైరెడ్డి సుధాకర్ రెడ్డి , జగన్ , గద్వాల యూనిట్ కార్యదర్శి అర్పిత , టీఎన్జీవో సభ్యులు రమేష్ , వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల తపాలా కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025 జనవరి 1నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరం కరపత్రాలు, వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ ప్రత్యేక ఆధార్ శిబిరం కేంద్రంలో ఆధార్ డెమోగ్రాఫిక్ అప్డేట్ క్రింద పేరు, చిరునామా, పుట్టిన తేదీ, లింగము, చారవాణి నెంబర్, అడ్రస్ మార్పిడి, ఈ- మెయిల్ , బయోమెట్రిక్ అప్డేట్ క్రింద ఫోటో మార్పిడి, చేతి వేలిముద్రలు తీసుకోవడం ఐరిస్ స్కాన్, నూతన ఆధార్ కార్డు చేయనున్నట్టు తెలిపారు. ఐదు సంవత్సరాల వయసు లోపు పిల్లలకు ఉచితంగా నూతన ఆధార్ కార్డు తీయబడును. ఈ సదవ కాశాన్ని గద్వాల్ పట్టణ, పరిసరాల ప్రాంత ప్రజలకు వినియోగించుకోవాలని ఎల్.సైదా నాయక్, గద్వాల తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధార్ ప్రత్యేక శిబిరం కరపత్ర జారీ కొరకు కళావతి పోస్ట్మాస్టర్, బసంత్ రెడ్డి డీ.పి.యం, రాజశేఖర్ పీ.ఏ, ప్రశాంత్ , పీ.ఏ, క్రాంతి కుమార్ రెడ్డి , పీ.ఎ, శ్రీనివాస్ రెడ్డి , బట్వాడ సిబ్బంది ,ఆధార్ ఆపరేటర్ గద్వాల్ గంగాధర్, సుధాకర్, రామన్న మేల్ ఓవర్సీస్ , గద్వాల్ ప్రధాన తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మండల విద్యాధికారి



నవతెలంగాణ - ధరూరు

ధరూర్ మండలంలోని సోంపురం ప్రాథమిక పాఠశాలను గురువారం విద్యాధికారి సందర్శించి పాఠశాల రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. పార్చర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా చేయాలని సూచించారు. ధరూరు మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి మెనూ ప్రకారం భోజనం చేయించాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- పెంచిన హమాలీ రేట్ల జీవోను విడుదల చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి



నవతెలంగాణ - అయిజ రూరల్

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు గురువారం అయిజ సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మెను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసిందని, నూతన రేట్లకు పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు 2024 అక్టోబర్ మూడో తేదీ నన చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను ప్రస్తుతం ఉన్న రూ.26 నుంచి 29 కి అనగా రూ. మూడు రూపాయలు పెంచారని అన్నారు. ఈ పెరిగిన రేట్లను 2024 జనవరి నుంచి అమలు చేస్తామని , ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని, మహిళా స్విపర్‌లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా రూ.1000లు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. హామీలు ఇచ్చి మూడు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కనీసం జీవో కూడా జారీ చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పోరాటం నూతన రేట్ల పై కాదని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయమని తా ము అడుగుతున్నామని అన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. సమ్మెకు రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అయిజ రాముడు , అయిజ మండల అధ్యక్షులు పెద్ద శ్రీను , గట్టు మండల అధ్యక్షుడు ఉదయ్ కాంత్ , డీలర్లు రాయప్ప , విక్రమ సింహారెడ్డి, శ్రీధర్ , నాగరాజు , ఈరన్న తదితరులు మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులతో ప్రభుత్వం చర్చించి సమస్యలను పరిష్కరించాలని,ఆ దిశగా వారు చేసే ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్షుడు సవారి , అయిజ స్టాక్ పాయింట్ హమాలీలు నాగరాజు , భీముడు , వీరేష్ తిమ్మప్ప ఏకే వీరేష్, తిరుమలేష్, మునీంద్ర , మౌలాలీ, భీముడు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ..
ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కొత్త ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలన్నారు. గత ఏడాది తనకు జిల్లాలో పూర్తి చేసిన తొలి సంవత్సరంగా చాలా విలువైన అనుభవాలను అందించిందని తెలిపారు. గత ఏడాది ప్రారంభ స్థాయి నుంచి నేర్చుకోవడం జరిగిందని, ఇప్పుడు మరో సంవ త్సరం కోసం ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో పనిచేస్తామని అన్నారు. 2024లో వెనుకబడ్డ అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ఏడాదికి సమగ్ర ప్రణాళికలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఒక ఫైల్ కేవలం పత్రం కాదని,అది ఒక జీవితమని ప్రతి ఫైల్ వెనుక ఉన్న భావాలు, అవసరాలు గుర్తించి, నిబంధనలతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే



విధంగా, ప్రతి అధికారి తన పాత్రను జవాబు దారీతనంతో విధులను నిర్వర్తించాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలతో, టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించి, వేగంగా, నాణ్యతతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు దైవ కార్యమని, అధికారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదలతో పని చేయాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారులలో కలసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ధరూర్

నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బుధవారం ధరూరు మండల కేంద్రంలో మరనాత సంఘం చర్చి ఆధ్వర్యంలో స్థానిక సంఘ కాపరి అబ్రహం పాస్టర్ మాట్లాడుతూ గతిస్తున్న మానవుని జీవితం నూతన సంవత్సరంలో దేవునికి ఏ విధంగా లోబడి ఉంటే పరలోక రాజ్యం తమ స్వంతం అవుతుందని బైబిల్ నుంచి కొన్ని అధ్యయనాలను క్రైస్తవులకు వివరించారు. అదేవిధంగా క్రైస్తవ భక్తులు నూతన సంవత్సర వేడుకలను ఉద్దేశించి ఏసుక్రీస్తు బోధనలను పాటలు, కోలాటం రూపంలో దేవుని స్తుతిస్తూ ఏసుక్రీస్తుని మహిమపరిచారు.మహి ళలకు చిన్నా రులకు చేతుల మీదుగా ప్రత్యేక బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘం కమిటీ సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని పూడూరు గ్రామ సమీపంలోని గోదాంలలో స్థానిక కార్మికులకు కాకుండా ఇతర రాష్ట్రాల కార్మికులను తీసుకొచ్చి స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తున్నారని స్థానికులకు మాత్రమే ఇక్కడ పని కల్పించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం పూడూరు గోదాం హమాలీలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. కార్మికుల సమస్యలను పరిష్కరి ంచెందుకు న్యాయ బద్ధమైన డిమాండ్ సాధన కోసం కృషి చేయాలని హమాలీ కార్మికులు రంజిత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ పూడూరు, ఎర్రవల్లి, జమ్మిచేడు, మేలచెరువు, జంగంపల్లి, కొండపల్లి తదితర గ్రామాలలో దాదాపు 600 మందికి పైగా గతంలో రూ. 40 వేల నుంచి లక్ష రూపాయల దాకా స్థానిక గోదాంలు ప్రారంభమయితే అందరికీ పని కల్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని, ప్రస్తుతం వీరికి కాకుండా వేరే రాష్ట్రానికి సంబం ధించిన వారికి

ఉపాధి కల్పించా రని అన్నారు. రాజకీ య కుట్రలతో ఇన్ని సంవత్స రాలు గోదాములను నడవకుండా చేశారని , ప్రస్తు తం అన్ని సమస్యలను పరిష్కారం చేసుకొని చట్టబద్ధంగా ప్రారంభమైన గోదాంను కొంతమంది రాజకీయ కుట్రతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపరంగా సక్రమంగా ఉన్నప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారో దీనికి సమాధానం చెప్పాలన్నారు. ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండు వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని అట్లాంటి గోదాంను కేవలం రాజకీయ కుట్రతో అడ్డుకోవడం తగదని అన్నారు. గతంలో స్థానిక గ్రామాలకు చెందిన కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడి ఇక్కడ గోదాం వస్తే మాకు ఉపాధి దొరుకుతుందన్న ఆశతో డబ్బులు కట్టి 14 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు మాకు ఉపాధి లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని , వీరికి ఉపాధి కల్పించేలా యాజమాన్యంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఒత్తిడీ తీసుకొస్తామని పేర్కొన్నారు.

జిల్లాలోనే అత్యధికంగా ఉపాధి కల్పించే ఈ గోదాంలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులకు అందరికీ ఉన్నదని అన్నారు. గోదాంలో పనిచేస్తున్న కార్మికులకు త్వరలో కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసి అండగా ఉంటూ వారి సమస్యను పరిష్కరించేంతవరకు పోరాడుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చి బాబుతో పాటు కార్మికులు అశోక్,దేవకుమార్, ఆంజనే యులు, మహేష్, ప్రభాకర్,బాలరాజు, నరసింహులు, పరశురాముడు రామకృష్ణ, సురేష్, ఎర్రవల్లి బాలరాజు, రాముడు, పూడూరు బాబు, ధోని పాల్గొన్నారు.



అక్రమ కట్టడాలను ఆపాలి

- ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంస్థానాదీసుల కాలంనాటి కొత్త బావిపై అక్రమ కట్టడాలను ఆపాలని, అక్రమంగా నిర్మించే వారిపై తగు చర్య తీసుకోవాలని క్రీడా, ప్రజాసంఘాల, సీనియర్ సిటిజన్ ఫోరం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల ముందర ఉన్న కొత్త బావినీ కూల్చి అక్రమంగా షాపులను నిర్మిస్తున్నారని, అది రాజుల కాలం నాటి బావి అని దానిని కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని, భావి ప్రాంగణంలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి షెటర్స్‌ను రోడ్డుకు పెట్టారని, పక్కనే అనంత కన్వెన్షన్ హాల్ యొక్క ఎక్సీస్ట్ ఫ్యాన్లను క్రీడా మైదానం వైపు పెట్టారని అన్నారు. దీంతో వాకర్స్, క్రీడాకారులు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణం ను కూడా ఆక్రమించుకున్నట్లు తెలుస్తుందని, ఆక్రమణకు గురైన ప్రాంగణంను పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కరపత్రాలను ముద్రించి, ప్రజలకు అవగాహన కల్పించి తమ కార్యాచరణను మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె .మోహన్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ అవ్వ ఆశీస్సులతో..
ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవ తెలంగాణ - గట్టు

మండల పరిధిలోని గ్రామంలో గురువారం రవి వెన్నెల ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాన్స్ ప్రోగ్రామ్‌ను జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడును గ్రామస్తులు, పార్టీ నాయకులు శాలువా తో ఘనంగా సత్కరించారు. ముందుగా పార్టీ నాయకులతో కలిసి,పెద్దమ్మ అవ్వను దర్శించుకుని, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పెద్దమ్మ అవ్వ దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు పెద్దమ్మ అవ్వ ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దినదిన అభివృద్ధి చెందాలని వేడుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామానికి తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మోనేష్, నూర్‌పాషా, వెంకటేష్, శ్రీరాములు, తిరుమలేష్, ఎస్.రాము నాయుడు, కొళాయి భాస్కర్, కంగారు తిమ్మప్ప, బ్రహ్మయ్య చారి, నరసింహులు, వెంకటేష్, తిమ్మప్ప గౌడ్, ట్రాక్టర్ హనుమంతు, బాసు గోపాల్, అలి బాబు, తలారి నరసింహులు, వీరేశ్, నల్లగట్ల రాముడు, గంగాధర్, కామేష్, ఆంజనే యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భౌతిక కాయానికి నివాళి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామంలో కర్రన్న తల్లి శాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతునాయుడు వారి స్వగృహానికి చేరుకొని ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట డీ.శేఖర్ నాయుడు, శ్రీ రాములు,ఎండీ.మాజ్, ఆశన్న, గోకరన్న, తిమ్మప్ప, ఎల్లప్ప, మెకానిక్ గోవిందు, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.